
జాతీయ తెలుగు దినపత్రిక
# ప్రజాజ్యోతి
ప్రతి అక్షరం ప్రజల కోసం
## నల్లగొండ
సూర్యాపేట - యాదాద్రి భువనగిరి
శుక్రవారం 10 అక్టోబర్ 2025 పేజీలు : 14


3 లో..

సాయి మందిరంలో ప్రత్యేక పూజలు


2 లో..

## ఆశావాహుల నిరాశ..

హైకోర్టు స్టే తో ఆగిన ఎన్నికలు

ప్రభుత్వ ప్రతిపక్షాల మధ్య మాటల యుద్ధం

బీసీలకు న్యాయం జరిగే వరకూ ఎన్నికలకు వెళ్లలేం: ప్రభుత్వం

### పాఠశాల విద్యార్థుల సంక్షేమం, భద్రతకు

# అత్యంత ప్రాధాన్యత

### జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠి



**నల్గొండ అక్టోబర్ 9 (ప్రజాజ్యోతి)**

పాఠశాల విద్యార్థుల సంక్షేమం, భద్రతకు అత్యంత ప్రాధాన్యత ఇస్తామని జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠి తెలిపారు. పాఠశాలల విద్యార్థుల పట్ల ప్రత్యేకించి విద్యార్థుల భద్రత పట్ల ఎవరు నిర్లక్ష్యం వహించిన సహించేది లేదని అన్నారు. గత నెల 4 న నల్గొండ జిల్లా కేంద్రంలోని దేవరకొండ రోడ్ లో ఉన్న మాస్టర్ మైండ్స్ పాఠశాలలో బస్సు కిందపడి మృతి చెందిన చిన్నారి జశ్విత కేసు విషయం బాధాకరమని కలెక్టర్ పేర్కొన్నారు. ఈ మేరకు గురువారం ఆమె ఒక ప్రకటన విడుదల చేస్తూ మాస్టర్ మైండ్స్ పాఠశాల సంఘటన పై విచారణ సందర్భంగా యాజమాన్యం నిర్లక్ష్యం స్పష్టంగా తేలిందని, ముఖ్యంగా మోటార్ వెహికల్ ఇన్స్పెక్టర్ తనిఖీలో కూడా బస్సు ఫుట్ బోర్డు ఎత్తుగా ఉండడం, బస్సులో ఆయా లేకపోవడం,గ్రిల్స్ లేకపోవడం, పాఠశాల గ్రౌండ్లో విద్యార్థులు తిరుగుతున్నప్పటికీ బస్సు డ్రైవర్ నిర్లక్ష్యంగా బస్సు నడపడం వంటి అంశాలు విచారణలో దృష్టికి వచ్చినట్లు తెలిపారు. అందువల్లనే మాస్టర్ మైండ్స్ పాఠశాలను సీజ్ చేయడం జరిగిందని ,అయితే పాఠశాలలో చదివే విద్యార్థులకు నష్టం జరగకూడదన్న ఉద్దేశంతో మానవతా దృక్పథంతో నోటీసులు జారీచేసి పాఠశాలను తాత్కాలికంగా మాత్రమే సీజ్ చేయడం జరిగిందని, అంతేకానీ ఎలాంటి కక్ష సాధింపు చర్య కాదని స్పష్టం చేశారు. ఈ విషయంలో...మిగతా 2లో



సాగర్ జలాశయానికి

## స్వల్పంగా కొనసాగుతున్న వరద
2

ప్రాజెక్టు 4 క్రస్ట్ గేట్ల ద్వారా నీటి విడుదల

జలాశయం నీటిమట్టం 590 అడుగులు

ప్రాజెక్టుకు ఇన్ ఫ్లో 83,207,క్యూసెక్కులు

## హోంగార్డు ఉపేందర్ కుటుంబాన్ని ఆదుకుంటాం

### ఎమ్మెల్యే వేముల వీరేశం

**రామన్నపేట అక్టోబర్ 9 (ప్రజా జ్యోతి)**

విధులు నిర్వహిస్తూ ప్రమాదానికి గురై మృతి చెందిన హోంగార్డు కూరేళ్ల ఉపేందర్ కుటుంబాన్ని అన్ని విధాలా ఆదుకుంటామని నకిరేకల్ ఎమ్మెల్యే వేముల వీరేశం తెలిపారు. ఉదయం ప్రమాదవశాత్తు రోడ్డు ప్రమాదంలో మృతి చెందిన రామన్నపేట మండలం సిరిపురం గ్రామానికి చెందిన కూరెల్ల ఉపేందర్ (హోంగార్డ్) మృతదేహానికి పూలమాల వేసి నివాళులర్పించి కుటుంబ సభ్యులను పరామర్శించారు. ఉపేందర్ కుటుంబ సభ్యులకు అన్ని విధాలుగా ఆదుకుంటామని హామీ ఇచ్చారు.




2 లో..

## ఘనంగా కాన్షీరాం వర్ధంతి వేడుకలు

# సాగర్ జలాశయానికి స్వల్పంగా కొనసాగుతున్న వరద

**ప్రాజెక్టు 4 క్రస్ట్ గేట్ల ద్వారా నీటి విడుదల**

**జలాశయం నీటిమట్టం 590 అడుగులు**

**ప్రాజెక్టుకు ఇన్ ఫ్లో 83,207,క్యూసెక్కులు**

**నాగార్జునసాగర్ అక్టోబర్ 9 (ప్రజాజ్యోతి)**

నాగార్జునసాగర్ ప్రాజెక్టు స్వల్పంగా వరద నీరు కొనసాగుతుంది,గురువారం సాయంత్రానిక ి,ఎగువనున్న శ్రీశైలం జలాశయం నుంచి ఇన్ ఫ్లో 83,207, వేల క్యూసెక్కుల నీరు సాగర్ ప్రాజెక్టు కు వస్తుంది,ఈ నేపథ్యంలో ప్రాజెక్టు అధికారులు నాలుగు క్రస్ట్ గేట్లు ఐదు అడుగుల మేరా ఎత్తి 32400,నీటిని విడదాలచేస్తున్నారు,ప్రాజెక్టు పూర్తిస్థాయి నీటిమట్టం 590 అడుగులు,ప్రస్తుతం నీటిమట్టం 590 అడుగులు ఉంది ప్రాజెక్టు పూర్తిస్థాయి నీటి సామర్థ్యం 312.0450 టీఎంసీలు కాగా ప్రస్తుతం పూర్తిస్థాయిలో 312.0450,నీటిమట్టం ఉంది,సాగర్ నుంచి కుడి కాల్వ ద్వారా 10,040,క్యూసెక్కులు, ఎడమ కాల్వ ద్వారా 7,272,క్యూసెక్కులు జలాశయం ప్రధాన జల విద్యుత్ కేంద్రం ద్వారా 33,495.క్యూసెక్కులు ఎస్ఎల్బీసీ,వరద కాలువ నీటిని నిలిపి వేశారు ,ప్రాజెక్టు నుంచి పూర్తిస్థాయిలో 83,207,వేల క్యూసెక్కుల నీరు దిగువకు విడుదల అవుతుంది,జలాశయం పూర్తిస్థాయిలో నీటి నిల్వ ఉండడంతో ఎగువ నుంచి జలాశయానికి వస్తున్న మొత్తం నీటిని దిగువకు విడుదల చేస్తున్నారు.

# ఆశావాహుల నిరాశ..

**హైకోర్టు స్టే తో ఆగిన ఎన్నికలు**

**ప్రభుత్వ ప్రతిపక్షాల మధ్య మాటల యుద్ధం**

**బీసీలకు న్యాయం జరిగే వరకూ ఎన్నికలకు వెళ్లలేం: ప్రభుత్వం**

**సంస్థాన్ నారాయణపురం,**

అక్టోబర్ 09, (ప్రజాజ్యోతి) : స్థానిక సంస్థల ఎన్నికలు వాయిదా పడడంతో పోటీ చేయాలని ఆశపడిన నాయకులలో నిరాశలు నెలకొన్నాయి. బీసీలకు 42 శాతం రిజర్వేషన్లపై గత రెండు రోజులుగా హైకోర్టులో ప్రభుత్వానికి పిటిషన్ దారులకు మధ్య వాదోపవాదాలు జరిగాయి. చివరకు గురువారం రాష్ట్ర హైకోర్టు జీవో 9 పై నాలుగు వారాలపాటు స్టే విధించింది. ఎన్నికలను వాయిదా వేస్తూ నాలుగు వారాల గడువును ఇచ్చిన విషయం తెలుసుకున్న పోటీదారులు మళ్లీ నిరాశకు గురైపోయారు. ఇప్పటికే ప్రభుత్వం ఇదిగో అదిగో అంటూ ఎన్నికలను వాయిదా వేస్తూ వచ్చిన ప్రభుత్వం చివరకు 42 శాతం బీసీలకు రిజర్వేషన్లను కల్పిస్తూ ఎన్నికలకు వెళ్ళింది. ప్రభుత్వం ఇచ్చిన ప్రత్యేక జీవోపై కొందరు హైకోర్టులో కేసులు వేశారు. ఈ కేసులపై వాదోపవాదాలను విన్న హైకోర్టు ఎన్నికలను నాలుగు వారాలపాటు వాయిదా వేస్తున్నట్లు ప్రకటించింది. ప్రభుత్వం దీనికి సంబంధించిన కౌంటర్ ను దాఖలు చేయాలని సూచించింది. కానీ ప్రభుత్వం బీసీలకు 42 శాతం రిజర్వేషన్లను సాధించిన తర్వాతనే ఎన్నికలకు వెళ్తామని రాష్ట్ర ఉపముఖ్యమంత్రి బట్టి విక్రమార్క ప్రకటించారు. దీనితో స్థానిక సంస్థల ఎన్నికలు ఇప్పట్లో జరుగుతాయా లేదా అనే సంశయం పోటీదారులలో ప్రజలలో నెలకొన్నది. ఎన్నికల నోటిఫికేషన్ వేసి ప్రభుత్వం ముందుకు వెళ్లి మొదటి దశ నామినేషన్ల ప్రక్రియను గురువారం ప్రారంభించింది. కానీ ఎన్నికల ప్రక్రియ ప్రారంభించినా హైకోర్టు కోర్టు స్టే తో మళ్ళీ ఎన్నికలు మొదటి వచ్చినట్లుగా స్పష్టమవుతున్నది. 42 శాతం రిజర్వేషన్ల తో ఎన్నికలకు సిద్ధమైన ఆశావాహులందరూ హైకోర్టు ఆదేశాలతో తీవ్ర నిరాశకు గురైనట్లుగా తెలుస్తున్నది. స్థానిక ఎన్నికలపై హైకోర్టు స్టే విధించడంతో అధికార కాంగ్రెస్ పార్టీ ప్రతిపక్ష పార్టీల మధ్య మాటల యుద్ధం జరుగుతున్నది. హైకోర్టు ఆదేశాలు ప్రభుత్వం పట్టుదల మధ్య ఇప్పట్లో ఎన్నికలు జరుగుతాయో లేదో అని ఆశావాహులంతా నిరాశకు గురైపోతున్నారు.

# ఘనంగా కాన్షీరాం వర్ధంతి వేడుకలు

**వలిగొండ అక్టోబర్ 09(ప్రజాజ్యోతి ప్రతినిధి)**

మండల కేంద్రంలో బహుజన సమాజ్ పార్టీ వ్యవస్థాపకుడు మాన్యశ్రీ కాన్షీరాం 19వ వర్ధంతి సందర్భంగా బహుజన సమాజ్ పార్టీ మండలకమిటీ,ప్రజా సంఘాల నాయకులు, ఉద్యమకారులు ఆధ్వర్యంలో ఆయన చిత్ర పటానికి పూలమాల వేసి ఘనంగా నివాళు లు అర్పించారు. ఈ సందర్భంగా పలువురు మాట్లాడుతూ బీసీ ఎస్సీ ఎస్టీ మైనారిటీలకు రాజ్యాంగం అమలు కోసం కాన్షిరాం ఎంతో కృషి చేశారని ఆయన సేవలను కొనియాడారు. ఈ కార్యక్రమంలో బహుజన సమాజ్ పార్టీ మండల అధ్యక్షులు సుక్క శ్రీకాంత్, గుండు కృష్ణ, సాయిని యాదగిరి, సంగిశెట్టి క్రిస్టఫర్, మస్కు నరసింహ, చేగురి అజయ్, ఎడవెల్లి చందు,విజయ్ రాజు,కృష్ణ స్వామి,వెంకటేశం, కృష్ణ తదితరులు పాల్గొన్నారు.

# పేరూరు లోలెవెల్ వంతెన తెగి రాకపోకలకు అంతరాయం

**హాలియా,అక్టోబర్9(ప్రజా జ్యోతి) :**

ఇటీవల కురుస్తున్న భారీ వర్షాల నేపథ్యంలో మండల పరిధిలోని పేరూరు సోమసముద్రం చెరువు గత మూడు రోజులుగా అలుగు పోయడంతో నీటి తాకిడికి గండి పడి దెబ్బతింది.అలుగు కింద బాగాన లో లెవెల్ వంతెన ఉండడంతో పూర్తిగా తెగిపోయి రాకపోకలకు అంతరాయం ఏర్పడింది.వంతెనకు సమీపంలోని ఆరు గ్రామాల ప్రజలకు రెండు, మూడు రోజులుగా రాకపోకలు నిలిచి పోవడంతో తీవ్ర ఇబ్బందులకు గురవుతున్నారు. ఇప్పటికే వంతేన పై ప్రమాదాలు జరగకుండా మాజీ సర్పంచ్ ఎడవల్లి సునీత నాగరాజు



ఫ్లెక్సీ ఏర్పాటు చేసి ప్రమాదం జరగకుండా నివారణ చర్యలు చేపట్టారు.గురువారం సాయంత్రం వరద తాకిడి పెరగడంతో పూర్తిగా వంతెన తెగిపోయింది.దీంతో విషయం తెలియడంతో హుటాహుటిన స్థానిక ఎస్సై సాయి ప్రశాంత్ ఘటనా స్థలానికి చేరుకొని ద్విచక్ర వాహనాలకు దారి మళ్లించారు.తెగిపోయిన వంతెనను వీలైనంత తొందరగా పూర్తి చేసి రాకపోకలకు సౌకర్యం కల్పించాలని ప్రజలు కోరుతున్నారు.

# పాఠశాల విద్యార్థుల సంక్షేమం, భద్రతకు అత్యంత ప్రాధాన్యత

(మొదటి పేజీ తరువాయి)

జిల్లా యంత్రాంగం పారదర్శకంగా ఉందని తెలిపారు.జిల్లా పాలనాధికారిగా, ఒక తల్లిగా తీసుకున్న ఈ చర్య పై తల్లిదండ్రులు, పాఠశాలల యాజమాన్యాలు, ప్రైవేటు పాఠశాలల అసోసియేషన్ సైతం ఆలోచించాలన్నారు. పాఠశాలల్లో జరిగే ఇలాంటి సంఘటనలను తల్లి దండ్రులు కూడా తక్షణమే తమ దృష్టికి తీసుకురావాలని కోరారు. మాస్టర్ మైండ్స్ పాఠశాల బస్సు సంఘటన విషయంలో హైకోర్టు పూర్వాపరాలను పరిశీలించిన మీదట పాఠశాల యాజమాన్యంపై కొత్తగా చర్యలు తీసుకొనే స్వేచ్ఛను జిల్లాయంత్రాంగానికి ఇస్తూ ఆదేశాలు జారీ చేసిన విషయాన్ని ఈ సందర్భంగా ఆమె గుర్తు చేశారు. మాస్టర్ మైండ్స్ పాఠశాల ఉదంతాన్ని దృష్టిలో ఉంచుకొని భవిష్యత్తులో ఇలాంటి సంఘటనలు పునరావృతం కాకుండా, విద్యార్థుల భద్రత దృష్ట్యా త్వరలోనే జిల్లాలోని అన్ని పాఠశాలల్లో ఆడిట్ నిర్వహించనున్నట్లు కలెక్టర్ వెల్లడించారు.

# విషతుల్య ఆహారం తిని ఆరుగురికి అస్వస్థత

**చికెన్ తినడంతోనే అస్వస్థత జరిగిందని ఆరోపిస్తున్న బాధితుడు**

**ఆలస్యంగా వెలుగులోకి వచ్చిన సంఘటన**

**పెన్ పహాడ్**

విషతుల్య ఆహారం తిని ఆరుగురు అస్వస్థతకు గురైన సంఘటన మండల పరిధిలోని ధూపహాడ్ గ్రామంలో గురువారం ఆలస్యంగా వెలుగులోకి వచ్చింది గ్రామానికి చెందిన బాధితుడు కత్తి ఉపేందర్ తెలిపిన వివరాల ప్రకారం ఈనెల 4న ఉపేందర్ తన మనవడి 21వ రోజు వేడుక చేసుకుందామని మండల కేంద్రంలోని క్వాలిటీ చికెన్ సెంటర్ వద్ద 6 కేజీల చికెన్ తీసుకుని వచ్చి చిన్న శుభకార్యం నిర్వహించగా భోజనం చేసిన గంట తర్వాత వారి కుటుంబ సభ్యులకు స్వల్పంగా వాంతులు కావడంతో మామూలు వాంతులేన ని పట్టించుకోలేదని తిరిగి మరుసటి రోజు తెల్లవారుజాము నుండి విపరీతంగా వాంతులు విరోచనాలు అవుతుంటే సూర్యాపేట జిల్లా కేంద్రంలోని గవర్నమెంట్ హాస్పిటల్ లో ముగ్గురిని అడ్మిట్ చేశామని ఇద్దరు చిన్నారులను సూర్యాపేట పట్టణంలోని ఓ ప్రైవేట్ హాస్పిటల్లో అడ్మిట్ చేశామని మరో మహిళను మరో ప్రైవేట్ హాస్పిటల్లో అడ్మిట్ చేశామని తెలిపారు ఈ విషయంపై చికెన్ సెంటర్ నిర్వాహకుని ప్రశ్నించగా నిర్లక్ష్యపు సమాధానం చెబుతున్నాడని ఆరోపించారు డాక్టర్లు ఇచ్చిన రిపోర్టు ప్రకారం విషతుల్య ఆహారం తినడం వల్లనే అస్వస్థతకు గురయ్యారని క్వాలిటీ చికెన్ సెంటర్ పై అధికారులు చర్యలు తీసుకొవాలని స్థానిక పోలీస్ స్టేషన్లో ఫిర్యాదు అందించినట్లు తెలిపారు ఇలాంటి సంఘటనలు మరొకసారి పునరావృతం కాకుండా చర్యలు తీసుకోవాలని తమ కుటుంబ సభ్యులకు న్యాయం చేయాలని కోరారు... దీనిపై ఎస్సై గోపికృష్ణను వివరణ కోరగా ఇరువురి నుండి ఫిర్యాదులు అందాయని ఈ ఫిర్యాదుల మేరకు విచారణ చేపడతామని తెలిపారు...



# సిమెంట్ బెంచీల బహూకరణ.



**నాగారం అక్టోబర్ 9 ప్రజా జ్యోతి.**

మండల పరిధిలోని నాగారం బంగ్లా గ్రామానికి చెందిన తంగళ్ళపల్లి సత్యనారాయణ సేవా దృక్పథంతో తన తల్లిదండ్రుల జ్ఞాపకార్థం మండలంలోని కార్యాలయలకు ఆరు బెంచీలను బహుకరించారు. మండల కార్యాలయాలకు వచ్చే ప్రజల సౌకర్యార్థం ఆరు సిమెంట్ బెంచీలను కీర్తిశేషులు తంగెళ్లపల్లి ఎల్లప్ప,కౌసల్య జ్ఞాపకార్థం వారి కుమారుడు సత్యనారాయణ మండల కేంద్రంలోని వివిధ ఆఫీసులకు,బస్టాండ్ వద్ద సిమెంట్ బెంచ్ లను ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా గ్రామంలోని పెద్దలు యువకులు వారిని అభినందించారు.

# సాయి మందిరంలో ప్రత్యేక పూజలు అన్నదానం

**కోదాడ టౌన్, అక్టోబర్ 09 (ప్రజా జ్యోతి):**

మండల పరిధిలోని నల్లబండగూడెం గ్రామం సాయి మందిరంలో ఎన్టీఆర్ జిల్లా, వత్సవాయి మండలం, పెద్ద మోదుగుపల్లి గ్రామానికి చెందిన కనగాల కోటయ్య తులసమ్మ కుటుంబ సభ్యులు గురువారం ప్రత్యేక పూజ కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా దేవాలయ చైర్మన్ నలపాటి నరసింహారావు మాట్లాడుతూ కార్తీక మాసం సందర్భంగా దేవాలయంలో ప్రత్యేక పూజ కార్యక్రమాలు



అన్నదానం నిర్వహించే దాతలు ముందుగా పేరు నమోదు చేసుకోవాల్సిందిగా కోరారు. దేవాలయ కమిటీకి సహకరిస్తున్న దాతలకు ధన్యవాదాలు తెలియజేశారు. అనంతరం కనకాల కోటయ్య తులసమ్మ దంపతులు కుమారుడు పుల్లారావు, రజిని,



లహరి, అల్లుడు రవితేజ, శ్రావణి, ఆర్వీ లు దాతలు గా వ్యవహరిస్తూ అనదాన కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో రంగారావు, శరభయ్య, ఆదినారాయణ, రమేష్, రామారావు, సుబ్బారావు, గురవయ్య, ఏదులాపురం శ్రీనివాస్ రావు, సాయి శర్మ, శేషు తదితరులు పాల్గొన్నారు.



# సిజెఐ బి ఆర్ గవాయ్ పై దాడిని ముక్తకంఠంతో ఖండించిన ప్రజా సంఘాలు

**మిర్యాలగూడ,అక్టోబర్09,( ప్రజాజ్యోతి ):**

సీజేఐ పై దాడి భారత సర్వోన్నత న్యాయస్థానం పైన రాజ్యాంగం పైన ప్రజాస్వామ్యం పైన జరిగిన దాడిగా పరిగణించాలని జన విజ్ఞాన వేదిక జాతీయ కన్వీనర్ డాక్టర్ ముువ్వా రామారావు అన్నారు. గురువారం స్థానిక మిర్యాలగూడలోని జ్యోతిబాపూలే భవన్లో కస్తూరి ప్రభాకర్ అధ్యక్షతన జరిగిన రౌండ్ టేబుల్ సమావేశంలో పాల్గొని ప్రసంగించారు. ఈ సందర్భంగా ముువ్వా రామారావు మాట్లాడుతూ దేశ చరిత్రలో అక్టోబర్ 6న జరిగిన దాడి చీకటి రోజుగామిగిలిపోతుందని, ఒక భారత ప్రధాన న్యాయమూర్తి పై కోర్టులో దాడి జరిగితే సామాన్య మానవుని పరిస్థితి ఏమిటో ప్రతి ఒక్కరు అర్థం చేసుకోవాలని అన్నారు. విద్యా వికాస వేదిక కన్వీనర్ కస్తూరి ప్రభాకర్ మాట్లాడుతూ అత్యున్నత న్యాయ స్థానంలో సీజే పై దాడి సరైంది కాదని అన్నారు. విద్యావంతుల వేదిక తెలంగాణ అధ్యక్షులు అంబటి నాగయ్య మాట్లాడుతూ వందేళ్ళ సనాతన ధర్మం పేరుతో సీజే పై దాడి భారత ప్రజాస్వామ్యాన్ని అపహస్యం చేసినట్లు అయిందని అన్నారు. ప్రజా సంఘాల ఐక్యవేదిక నాయకులు బీసం రామయ్య మాట్లాడుతూ భారత రాజ్యాంగాన్ని భావ ప్రకటన స్వేచ్ఛను కాపాడుకోవాల్సిన బాధ్యత ప్రతి ఒక్కరిపై ఉందని అన్నారు. కార్యక్రమంలో భారత్ బచావో జిల్లా అధ్యక్షురాలు ఉదయ కెవిపిఎస్ నాయకులు పరశురాములు,జెవివి జిల్లా అధ్యక్షులు





సుదర్శన్ రెడ్డి,డాక్టర్ రాజు, కందుకూరి సుదర్శన్, రవినాయక్,హరికృష్ణ, తరియల్లయ్య, ఎంసీపిఐ నాయకులు పి.కాశి కిరణ్మయి,దశరథ నాయక్, రాజారత్నం, కోల సైదులు, మోహన్ రావ్, వెంకటేశ్వర్లు తదితరులు పాల్గొన్నారు.

# కాంగ్రెస్ పార్టీ సంక్షేమ పథకాలను ప్రతి గ్రామానికి తెలియపరచాలి.ఎమ్మెల్యే సామెల్.



**నాగారం అక్టోబర్ 9 ప్రజా జ్యోతి.**

తుంగతుర్తి నియోజకవర్గం టీపీసీసీ సోషల్ మీడియా కోఆర్డినేటర్ కొలిపాక సాయికుమార్ ఆధ్వర్యంలో తుంగతుర్తి శాసనసభ్యులు మందుల సామేలును కలిసి తుంగతుర్తి అభివృద్ధి పై పలు అంశాలను చర్చించారు. అనంతరం మాట్లాడుతూ స్థానిక సంస్థల ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ చేసిన సంక్షేమ పథకాలను,అభివృద్ధి పనులను, ప్రతి గ్రామానికి తెలియపరిచే విధంగా సోషల్ మీడియా బాధ్యత వహించాలి అని సూచించారు. ఈ కార్యక్రమంలో జాజిరెడ్డిగూడెం మండల టీపీసీసీ సోషల్ కోఆర్డినేటర్ గంట జయంత్,శాలిగౌరారం మండల టీపీసీసీ సోషల్ మీడియా కోఆర్డినేటర్ అన్నెబోయిన అనిల్ కుమార్, నూతనకల్ మండల టీపీసీసీ సోషల్ మీడియా కోఆర్డినేటర్ బోల్కా సైదులు యాదవ్, తుంగతుర్తి మండల టీపీసీసీ సోషల్ మీడియా కోఆర్డినేటర్ చింతకుంట్ల హరీష్, మోత్కూర్ మున్సిపాలిటీ టీపీసీసీ సోషల్ మీడియా కోఆర్డినేటర్ బందెల రవి, మద్దిరాల మండల టీపీసీసీ సోషల్ మీడియా కోఆర్డినేటర్ మల్లం సతీష్,మోత్కూర్ మండల టీపీసీసీ సోషల్ మీడియా కోఆర్డినేటర్ పాలోజు శేఖర్ చారి,గ్రామ కోఆర్డినేటర్ లు తదితరులు పాల్గొన్నారు.

# 11వ వార్డులో దుర్వాసన వలన విద్యార్థుల అవస్థలు



## - పట్టించుకోని గ్రామ పంచాయతీ అధికారులు

నార్కట్ పల్లి, అక్టోబర్ 9 ( ప్రజా జ్యోతి ): మండల కేంద్రంలోని 11 వ వార్డు హై స్కూల్ రోడ్డు సమీపంలో రహదారి పక్కన కుళ్ళిన వ్యర్థ పదార్థాల తో పాటు, వేస్టేజ్ కవర్లతో, వారం రోజులపాటు గ్రామపంచాయతీ సిబ్బంది శుభ్రం చేయకపోవడంతో విద్యార్థులు నానా ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. ఇకనైనా అధికారులు పట్టించుకోవాలని స్థానిక ప్రజలు కోరుతున్నారు.



# ప్రజలను మభ్యపెడుతూ రోజులు గడుపుతున్న కాంగ్రెస్ ప్రభుత్వం......

## మాజీ కో ఆప్షన్ మెంబర్ బీఆర్ఎస్ మండల పార్టీ అధ్యక్షులు ఎండి ఖలీల్



**గుండాల అక్టోబర్ 9 (ప్రజా జ్యోతి):**

బీసీలను నట్టేట ముంచే దిశగా రాష్ట్ర ప్రభుత్వం 42%.బీసీ బిల్లు పాస్ కాదని ముందే తెలిసిన పట్టించుకోని ప్రభుత్వంస్థానిక సంస్థల ఎన్నికలు నిర్వహించలేని కాంగ్రెస్ ప్రభుత్వం బాధ్యతారహితంగా ఎన్నికలను వాయిదా వేసే విధంగా తొందరపాటు చర్యలతో బీసీలను బలి పశువులను చేస్తూ ఎన్నికల నోటిఫికేషన్ ఇస్తూ తెలంగాణలో ఎన్నికలు నిర్వహించకుండా బీసీలకు42 శాతం రిజర్వేషన్లు ఇవ్వడం అనే సాకులు చూపిస్తూ దానికి కావలసిన ప్రణాళిక బద్ధంగా చట్ట సవరణ చేయకపోవడం తద్వారా బీసీలను కించపరిచే విధంగా కాంగ్రెస్ప్రభుత్వం వ్యవహరించడం శోచనీయం ఇప్పటికైనా కోర్టుకు సరైన నివేదికను ఇచ్చి బీసీలకు రాజకీయంగా జరుగుతున్నటువంటి అన్యాయాలను వివరించి బీసీలకు 42 శాతం రిజర్వేషన్ వచ్చే విధంగా చర్యలు తీసుకోవాలని బీఆర్ఎస్ పార్టీ డిమాండ్ చేస్తుంది కాంగ్రెస్ ప్రభుత్వం వచ్చి రెండు సంవత్సరాలు గడుస్తున్న ప్రజలకు చేసినది ఏమీ లేదు ఇచ్చిన హామీలను నెరవేర్చడంలో కాంగ్రెస్ ప్రభుత్వం ఫీల్ అవ్వడం తప్ప ప్రజలకు ఏమి చేసింది లేదు ప్రజలను భయభ్రాంతులకు గురి చేయడమే తప్ప ప్రజలపై ఎలాంటి చిత్తశుద్ధి లేని కాంగ్రెస్ ప్రభుత్వం అని బీఆర్ఎస్ పార్టీ నాయకులు అంటున్నారు.

# బీసీలకు అన్యాయం చేసిన వారిని వదిలిపెట్టం

## – బీసీ నాయకులు మట్టపల్లి శ్రీనివాస్ గౌడ్

**అనంతగిరి ,అక్టోబర్ 09, (ప్రజాజ్యోతి):**

స్థానిక సంస్థల ఎన్నికల్లో బీసీ రిజర్వేషన్లపై హైకోర్టు స్టే విధించడంపై బీసీ నాయకులు మట్టపల్లి శ్రీనివాస్ గౌడ్ ఓ ప్రకటన ద్వారా ఆగ్రహం వ్యక్తం చేశారు.దీన్ని తీవ్రంగా పరిగణిస్తున్నామని,బీసీల నోటికాడి ముద్దను లాగేశారని అన్నారు.బీసీల సత్తా ఏంటో చూపిస్తామన్నారు. ప్రత్యేక తెలంగాణ ఉద్యమం తరహాలోనే కోదాడ నుండి బీసీల ఉద్యమానికి శ్రీకారం చుట్టి దేశ వ్యాప్తంగా బీసీల సత్తా చూపిస్తామని



అన్నారు.కోర్టులను అడ్డంపెట్టుకుని బీసీ రిజర్వేషన్లను అడ్డుకోవాలని చూస్తే తగిన గుణపాఠంతప్పదు అని హెచ్చరించారు.బీసీ రిజర్వేషన్లు పెంచడం మూలంగా తెలంగాణ రాష్ట్రంలో ఏ సామాజిక వర్గానికి నష్టం లేనప్పటికీ బీసీ రిజర్వేషన్లను ఎలాగైనా అడ్డుకొని తీరాలని తెరవెనుక ఎంతోమంది అగ్రకుల శక్తులు కుటీల ప్రయత్నాలు మొదలు పెట్టారని అందులో భాగంగానే రెడ్డి జాగృతికి చెందిన పలువురిని ముందు పెట్టి బీసీ రిజర్వేషన్లకు గండిగొట్టి బీసీలను రాజకీయంగా అణిచివేయాలని పథకం పన్నుతున్నారని ఆయన ఆరోపించారు. రిజర్వేషన్ వ్యతిరేకులది అధర్మ పోరాటమని,వారు చేసే వాదనలలో ఏమాత్రం న్యాయం లేదన్నారు.అన్యాయంగా బీసీలకు రావలసిన వాటాను అడ్డుకోవాలని చూడడం చాలా దుర్మార్గమని శ్రీనివాస్ గౌడ్ మండిపడ్డారు.గత 80 సంవత్సరాలుగా బీసీలకు న్యాయబద్ధంగా,చట్టబద్ధంగా రావలసిన రిజర్వేషన్లు దక్కనీయకుండా చేశారని,ఇంకా అడ్డుతగులుతూ చరిత్రలో బీసీ రిజర్వేషన్ వ్యతిరేకులుగా మారొద్దని ఆయన కోరారు.

# ఆదిపత్యశక్తుల కుట్రలను తిప్పి కొడతాం

## మా వాటా మాకు దక్కాల్సిందే ఈడబ్ల్యూఎస్ సక్రమమైనప్పుడు మా 42% అక్రమం ఏలా ఐతది.?

## పందుల సైదులు తెలంగాణ విద్యావంతుల వేదిక జిల్లా అధ్యక్షులు

**నల్గొండ ఆక్టోబర్ 9 (ప్రజా జ్యోతి)**

ఈ దేశంలో ఈ రాష్ట్రంలో మేమెంతమందిమో మాకు అంత వాటా మా అణగారిన కులాల వర్గాలు అందరిదీ అదే బాట,జనాభా దామాషా ప్రాతిపదికన ఎస్సీ ఎస్టీ బీసీలకు రిజర్వేషన్లు కల్పించాలని ఈ దేశంలో వచ్చిన ఉద్యమాల ఫలితంగా ఈ రాష్ట్రంలో చేసినటువంటి ఉద్యమాల ప్రభావం కారణంగా ఆనాడు 2023లో కాంగ్రెస్ ప్రభుత్వం కామారెడ్డి బీసీ డిక్లరేషన్ లో బీసీలకు 42 శాతం రిజర్వేషన్లు కల్పిస్తామని హామీ ఇచ్చిందని తెలంగాణ విద్యావంతుల వేదిక జిల్లా అధ్యక్షులు పందుల సైదులు, బీసీ విద్యార్థి సంఘం జిల్లా అధ్యక్షులు అయితగోని జనార్దన్ గౌడ్ అన్నారు. గురువారం స్థానిక నల్లగొండ పట్టణంలోని చౌరస్తా వద్ ఉన్న పూలే విగ్రహం ముందు 42 శాతం రిజర్వేషన్ పట్ల ఆదిఫత్య శక్తుల కుట్రలు నిరసిస్తూ బీసీ విద్యార్థి సంఘం ఆధ్వర్యంలో నిరసన వ్యక్తం చేయడం జరిగింది. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ..ఈ రాష్ట్రం లోపల బీసీలు చేసినటువంటి ఉద్యమాల ఫలితంగా తెలంగాణ రాష్ట్ర అసెంబ్లీలో 42 శాతం రిజర్వేషన్ పై రాష్ట్ర అసెంబ్లీ ఏకగ్రీవంగా ఆమోదం తెలిపి గవర్నర్ వద్దకు పంపడం జరిగింది అన్నారు. కానీ ఆదిపత్య శక్తులు అడుగడుగునా రిజర్వేషన్ల పెంపును అడ్డుకుంటున్నారని వారన్నారు. ఈ దేశంలోపల ఈ రాష్ట్రం లోపల 60 శాతానికి పైబడి ఉన్న బీసీలు 42 శాతానికి అంగీకరించినప్పటికీ కూడా మా ఫలాలను అడ్డుకోవడం ముమ్మాటికీ ఆధిపత్య శక్తుల కుట్రలే అన్నారు. మేము గొంతమ్మ కోరికలు కోరడం లేదని న్యాయబద్ధంగా మాకు దక్కాల్సిన వాటా కోసం మాత్రమే పోరాడుతున్నామన్నారు. ఇందిరా సహని వర్సెస్ యూనియన్ ఆఫ్ ఇండియా కేసులో 50 శాతం పరిమితి దాటొద్దని ఉందని పదేపదే న్యాయ వ్యవస్థ మందు ఉంచుతున్నారని, ఇదే ఆదిపత్య శక్తులు ఇదే బిజెపి ప్రభుత్వం ఆధిపత్య వర్గాలకు అనుకూలంగా 2022లో 103 వ రాజ్యాంగ సవరణ చేసి 50 శాతం పరిమితిని ఉల్లంఘించి ఈడబ్ల్యూఎస్ పేరుతో 10 శాతం రిజర్వేషన్లు పొందారని ఇది రాజ్యాంగ ఉల్లంఘన కాదా అన్నారు. భారత రాజ్యాంగంలోనూ చట్టంలోను ఎక్కడ కూడా 50% రిజర్వేషన్ల పరిమితి దాటొద్దని పేర్కొనలేదని వారన్నారు. 2022లో జనహిత్ వర్సెస్ యూనియన్ ఆఫ్ ఇండియా కేసులో ఈడబ్ల్యూఎస్ కోటాలో 10 % పెంచడం రాజ్యాంగ ఉల్లంఘన అవుతుందని పిడిచిన తరఫున సుప్రీంకోర్టులో వాదనలు వినిపించినప్పుడు ఆనాటి బిజెపి ప్రభుత్వం తరఫున వాదనలు వినిపిస్తూ 50 శాతం పరిమితి అనేది సాధారణ నియమం మాత్రమే కానీ చట్టంలో ఎక్కడ పేర్కొనబడలేదని చెప్పారు. అదేవిధంగా చంద్రచూడు ధర్మాసనం రిజర్వేషన్ల విషయంలో తీర్పునిస్తూ 50 శాతం రిజర్వేషన్ అనేది సాధారణ నియమం మాత్రమే కానీ దాన్ని కఠినంగా అమలు చేయాల్సిన అవసరం లేదని నొక్కి చెప్పిందన్నారు. నేడు ఈ దేశంలో 5 శాతం లేని ఆధిపత్య శక్తులు 10 శాతం ఫలాలు అనుభవిస్తున్నప్పుడు 70 శాతం ఉన్న బహుజన వర్గాలం 42% అనుభవించడంలో ఎట్లా అన్యాయమైతుందన్నారు. తమిళనాడు రాష్ట్రంలో బీసీలకు 69 శాతం రిజర్వేషన్లు కల్పించబడుతున్నప్పుడు తెలంగాణ లో ఎందుకు అతీతం అన్నారు.మా జనాభా ధామాషా ప్రాతిపదికన మా వాటా మాకు అందకుండా ఆధిపత్య శక్తులు కుట్రలు చేస్తున్నారని రాభోయే కాలంలో జరగబోయేది రణరంగమైన యుద్ధమే అన్నారు. ఈ కార్యక్రమంలో ప్రముఖ న్యాయవాది జోగు నగేష్ ముదిరాజ్ , బిసి రాజ్యాధికార సమితి నల్గొండ జిల్లా అధ్యక్షులు కర్నాటి యాదగిరి ,వర్కింగ్ ప్రెసిడెంట్ మార్గం సతీష్ కుమార్ ,జిల్లా ఉపాధ్యక్షులు గడగోజు విజయకుమార్ ,పట్టణ అధ్యక్షులు చిన్నోజు రాజు ,బీసీ విద్యార్థి సంఘం జిల్లా నాయకులు కన్నబోయిన రాజు యాదవ్ ,పొగాకు రవికుమార్ యాదవ్, శ్రీకాంత్ ,తరుణ్ యాదవ్ ,మహేష్ శివకుమార్, తదితరులు పాల్గొన్నారు.




# మాజీ ఎమ్మెల్యే చిరుమర్తి లింగయ్య నివాళులు

**రామన్నపేట,అక్టోబర్ 9 (ప్రజా జ్యోతి)**

ప్రమాదంలో ప్రాణాలు కోల్పోయిన హెూంగార్డు ఉపేంద్ర చారి కుటుంబాన్ని ప్రభుత్వం ఆదుకోవాలని నకిరేకల్ మాజీ ఎమ్మెల్యే చిరుమర్తి లింగయ్య కోరారు. ఈ రోజు ప్రమాదానికి గురై దుర్మణం పాలైన ఉపేంద్ర కుటుంబాన్ని ఆయన పరామర్శించారు. రామన్నపే దవాఖానాకు వెళ్లి మృతదేహానికి నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ మృతుని కుటుంబ సభ్యుల్లో ఒకరికి ప్రభుత్వ ఉద్యోగం కల్పించి, రూ.50 లక్షల ఎక్స్‌గ్రేషియా చెల్లించాలని డిమాండ్ చేశారు. ఆయన వెంట బీఆర్ఎస్ మండల నాయకులు తదితరులు ఉన్నారు.



## పోలీసుల చేయూత





**రామన్నపేట,అక్టోబర్ 9( ప్రజా జ్యోతి)**



ఉదయం రామన్నపేట పోలీస్ స్టేషన్లలో వీధులు నిర్వహిస్తున్న హెూమ్ గార్డ్ ఉపేందర్ చారి ప్రమాదంలో మరణించారు. ఆయనకు భార్య, కుమారుడు,కుమార్తె ఉన్నారు.వారి కుటుంబానికి అండగా తక్షణమే సిపి సుధీర్ బాబు రాచకొండ హెూంగార్డ్ సంక్షేమం నుంచి 10000 రూపాయలు, భువనగిరి హెడ్ క్వార్టర్స్ తరపున అడిషనల్ ఎస్పీ, ఆర్ఐ, ఆర్ఎస్ఐలు, ఆర్ఎస్ఐలు, %ఎజష%, ఉమెన్ %ూజం% కలిసి లక్ష రూపాయలను అడిషనల్ ఎస్పీ వినోద్ కుమార్, అడ్మిన్ %=×% శ్రీనివాస్, హెడ్ క్వార్టర్స్ తరపున వారి కుటుంబ సభ్యులకు అందజేశారు.

## బిసి లతో చెలగాటం ఆడుతున్న రాష్ట్ర ప్రభుత్వం

**మునుగోడు, అక్టోబర్, 09,( ప్రజా జ్యోతి)**

తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం తక్షణమే దీనిపై తెలంగాణ మంత్రి వర్గ సమావేశం ఏర్పాటు చెయ్యాలి బిసి ప్రజా సంక్షేమ సంఘం రాష్ట్ర కార్య నిర్వాహక అధ్యక్షులు మాదగోని నరేందర్ గౌడ్ విలేఖరి సమావేశంలో మాట్లాడుతూ బిసి ప్రజల తో చెలగాటం ఆడుతుందని కాంగ్రెస్ పార్టీలో బిసి మంత్రి మరియు పార్లమెంట్ సభ్యులు కాంగ్రెస్ పార్టీ బీసీ నాయకులు ఏమాత్రం బీసీల గురించి పట్టించుకోకుండా నాటకాలు ఆడుతున్నారని తక్షణమే నిజమైన బిసి బిడ్డలు అయితే ప్రభుత్వంపై పోరాటం చేసి రిజర్వేషన్ వచ్చే విధంగా చూడాలని కోరారు కాంగ్రెస్ పార్టీ నాయకులు బీసీల గురించి మాట్లాడితే మాకు ఎక్కడ పదవులు రావాలని నోరు మూసుకొని ఉన్నారు నిజమైన బిసి బిడ్డలైతే ప్రభుత్వంపై పోరాటం చేసి బీసీలకు న్యాయం జరిగే విధంగా చూడాలని కోరారు



## రామన్నపేట భవిత సెంటర్ లో లీగల్ ఎయిడ్ క్లినిక్ సందర్శన- హాజరైన బత్తుల గణేష్

**రామన్నపేట అక్టోబర్ 9 ప్రజా జ్యోతి**



మండల కేంద్రంలోని భవిత సాహిత్య విద్య వనరుల కేంద్రంలో జిల్లా న్యాయ సేవా అధికార సంస్థ యాదాద్రి భువనగిరి జిల్లా అదేశాలనుసారం మనౌన్యాయ్ కార్యక్రమంలో భాగంగా లీగల్ వాలంటీర్ లు బత్తుల గణేష్ హాజరై లీగల్ ఎయిడ్ క్లినిక్ ను సందర్శించారు. ఇందులో భాగంగా విద్యార్థులకి కల్పించే వసతులు, సౌకర్యాలు, మౌలిక సదుపాయాల పరిశీలించి, విద్యార్థులకి, రిసోర్స్ పర్సన్ తో చర్చించి, లీగల్ సెల్ ఉపయోగాలు తెలిపారు. అక్కడ విద్యార్థులకి ఉన్న ఆధార్ కార్డు, సదరం సర్టిఫికెట్, పెన్షన్, బ్యాంక్ అకౌంట్ లకి సంబంధించి ఉన్న సమస్యలు పరిష్కారం కోరారు. అనంతరం అక్కడి విద్యార్థులకి చేస్తున్న ఫిజియోథెరపీ సౌకర్యం ను పరిశీలించారు. ఈ కార్యక్రమంలో సెంటర్ రిసోర్స్ పర్సన్ జంగమ్మ, ఫిజియోథెరపిస్ట్ శ్వేత, విద్యార్దులు ఉన్నారు

# మెరుగైన ఆరోగ్యం కోసం ప్లాస్టిక్ కాలుష్యాన్ని అరికడదాం

### - ప్రముఖ వ్యాపారవేత, సుమన్ మెడికల్ స్టోర్ అధినేత యామ ప్రభాకర్

**సూర్యాపేట:**

మెరుగైన ఆరోగ్యం కోసం ప్లాస్టిక్ కాలుష్యాన్ని అరికడదామని ప్రముఖ వ్యాపారవేత్త, సుమన్ మెడికల్ స్టోర్ అధినేత యామ ప్రభాకర్ అన్నారు.గురువారం సూర్యాపేట జిల్లా కేంద్రం బాల భవన్ లో ప్లాస్టిక్ పై విద్యార్థులకు అవగాహన కల్పించి క్లాత్ సంచులను ఆవిష్కరించారు. అనంతరం వారు మాట్లాడారు. ప్రతి ఒక్కరూ శు భకార్యములకు వచ్చిన బంధువులు, స్నేహితులకు క్లాత్ తో తయారుచేసిన సంచులను పంపిణి చేయడం వల్ల వచ్చే తరాన్ని కాపాడుకోవచ్చున్నారు. ప్రస్తుతం ప్రపంచవ్యాప్తంగా ప్లాస్టిక్ కాలుష్యం భయంకరమైన స్థాయిలోకి చేరుకుంది. ఈ నేపథ్యంలో ప్లాస్టిక్ సంచుల వల్ల పర్యావరణంపై కలిగే హానికరమైన ప్రభావాలపై అవగాహన పెంచి వీటి వాడకాన్ని తగ్గించేందుకు అందరూ కృషి చెయ్యాలన్నారు. ఇది ముఖ్యంగా సింగిల్ యూసేజ్ ప్లాస్టిక్ బ్యాగులకు బదులుగా పర్యావరణ అనుకూల ప్రత్యామ్నాయాలను ప్రోత్సహించడంపై దృష్టి పెడుతుందని ప్రస్తుతం మనం ఉపయోగిస్తున్న అన్ని ప్లాస్టిక్‌లు పర్యావరణ సవాళ్లను కలిగిస్తుండగా, వాటిలో ముఖ్యంగా ప్లాస్టిక్ సంచులు ఎక్కువ ఆందోళనకు కారణమవుతున్నాయని తెలిపారు. ఈ సంచులు వాతావరణ కాలుష్యంలో ప్రధాన పాత్రను పోషిస్తున్నాయి. మనం రోజూ విరివిగా వినియోగిస్తున్న ప్లాస్టిక్ పర్యావరణానికి తీవ్ర నష్టాన్ని కలిగిస్తోందన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా సైన్స్ అధికారి దేవరాజ్, బండి రాధాకృష్ణారెడ్డి, వీరునాయుడు, అరుంధతి, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

